## అదృశ్యమైన బాలుడు

# శవమై తేలాడు

ఎవరికి అపకారం చేశాడు ఆ బాలుడు.
పంట పొలాలలో శవముగా కనిపించాడు.
గ్రామమంతా కన్నీటి పర్యంతమైనది.
అంతు చిక్కని మిస్టరీగా మారిన బాలుని మరణం.









**పెన్ పవర్ ,కంభం జూలై 10**

ఆ చిన్నారి బాలుడు తప్పిపోయినప్పటినుండి గ్రామస్తులతో పాటు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టారు. అయినా జాడలేదు. ఇంతకు ఏమి జరిగిందో తెలియదు గ్రామానికి సమీపంలో పంట పొలంలో శవముగా కనిపించడంతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కంభం మండలం లింగోజిపల్లె గ్రామానికి చెందిన బాలుడు లక్షిత్3సంవత్సరాలు గురువారం ఉదయం సూర్య పల్లి గ్రామానికి సమీపంలోని పంట పొలాలలో శవమై కనిపించాడు. గ్రామానికి చెందిన కొందరు పంట పొలానికి వెళ్ళగా పొలంలో శివముగా కనిపించడంతో ఈ విషయం గ్రామస్తులకు తెలిపారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు బాలుడి మృతదేహం వద్దకు చేరుకున్నారు. లక్షిత్ మృతదేహం వద్దకు చేరుకున్నారు .గురువారం సైతం డాగ్ స్క్వాడ్ రంగ ప్రవేశం చేసిన ఎలాంటి ఫలితం కనిపించలేదని సమాచారం. మృతదేహం వద్ద నుండి కొన్ని ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ పర్యటించింది. కాగా రెండు రోజులుగా సమీపంలోని పంట పొలాలతో పాటు గ్రామంలో గ్రామస్తుల తో పాటు పోలీసులు సైతం గాలింపు చర్యలు చేసిన బాలుడి ఆచూకీ లేదు. ఒక్కసారిగా పంట పొలంలో బాలుడు మృతదేహం లభ్యం కావడంతో అందరూ ఉలిక్కి పడ్డారు. ఎవరు చేసిన పని ఎందుకు జరిగింది అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతి ఒక్కరి నోట చర్చలు జరిగినప్పటికీ ఎలా జరిగింది ఏమి జరిగిందన్నది మిస్టర్ గా మారింది. కాగా పంట పొలంలోని మృతదేహం వద్దనే వైద్యులు పోస్ట్ మార్టం నిర్వహించి ఆ బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు ఆ బాలుడు మృతదేహాన్ని తీసుకొని వారి స్వగ్రామమైన గొట్లగట్లకు బయలుదేరి వెళ్లారు. సీఐ మల్లికార్జున ఎస్ఐ నరసింహారావు పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

పెన్ పవర్
ప్రకాశం

## ఏసీబీ వలలో

# అవినీతి తిమింగిలం

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు
35 వేల రూపాయలు లంచం తీసుకుంటూ
రెడ్ హ్యాండెడ్ గా పట్టు బడ్డ సబ్ రిజిస్ట్రార్





**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై గురువారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సబ్ రిజిస్టార్ 35 వేల రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు బడ్డారు. ఎసిబి డిఎస్పి సోమన్న తెలిపిన వివరాల ప్రకారం గిద్దలూరు పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ భాష అనేవ్యక్తి తన తల్లి ద్వారా సంక్రమించే ఒక ఇంటిని ఖాదర్ బాషా తన పేరుమీదగిఫ్ట్ డీడ్ క్రింద రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు స్లాట్ బుక్ చేసుకొన్నారు. ఈ క్రమంలో ఖాదర్ భాష సబ్ రిజిస్టార్ డి కృష్ణ మోహన తో మాటల్లాడు దాంతో సబ్ రిజిస్టార్ 50 వేల రూపాయలు డిమాండ్ చేశాడు, కానీ ఖాదర్ భాష బ్రతిమలాడి 35 వేల రూపాయలకు ఒప్పందం చేసుకున్నాడు ఈలోగా ఖాదర్ ఎసిబి అధికారులు ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు నిర్ధారణ చేసుకొని గురువారం రిజిస్ట్రేషన్ సమయానికి గిద్దలూరు చేరుకొని ఖాదర్ భాషా డబ్బు సబ్ రిజిస్ట్రార్ కృష్ణమోహన్ రావు కు ఇవ్వబోగా కార్యాలయం వెనుకకు పాసుకు వెళతా అక్కడ నగదు 35 వేలు తీసు కుంటామని చెప్పటం తో ఖాదర్ భాష ఆయన వెంట వెళ్లి నగదు అందజేశారు వెంటనే సబ్ రిజిస్ట్రార్ కృష్ణ మోహన రావు డబ్బును ప్యాంట్ వెనుక జోబిలో పెట్టుకున్నారు .అదేసమయంలో మాటువేసిన ఎసిబి అధికారులు వెంటనే వెళ్ళి సొమ్ము తీసుకొన్న ప్రాంతంలోనే రెడ్ హ్యాండెడ్ గా పట్టు కుని అన్నిపరిక్షలు నివహించారు కెమికల్ రోజ్ కలర్ గామారింది సబ్ రిజిస్టార్ డి కృష్ణ మోహన రావు ను అదుపులోకి తీసుకున్నారు .రికార్డులన్ని పరిశీలించారు. సబ్ రిజిస్ట్రార్ కృష్ణ మోహన రావు గత రెండు రోజులుగా శలవు లో ఉండి గురువారం డ్యూటీలో చేరినట్లు తెలిసింది. గిద్దలూరు కు సబ్ రిజిస్టార్గావచ్చినప్పటినుండి కృష్ణ మోహన రావు పై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ ఎసిబి దాడుల్లో కర్నూలు డీఎస్పి సోమన్నతోపాటు ఎస్సైలు రమేష్, షరీఫ్., ప్రసాద్ లు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో విప్లవానికి లోకేష్ శ్రీకారం

- తల్లిదండ్రుల అభిప్రాయాలకు ప్రాధాన్యం -ఎమ్మెల్యే ఇంటూరి
- పాఠశాల అభివృద్ధి ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత
- పాలూరు దొండపాడులో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్
- విద్యార్థులతో భోజనం - సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- తల్లికి వందనం పథకంలో మహిళకు 65,000 సహాయం
- ఎన్నారై సహకారంతో అదనపు తరగతి గది నిర్మాణం







**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని పాలూరు దొండపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, తల్లిదండ్రుల అభిప్రాయాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్యార్థుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ముందుగా పాఠశాల ఆవరణలో సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, తర్వాత ఎమ్మెల్యే పిల్లలతో ముఖాముఖిగా మాట్లాడి, పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల గురించి తెలుసుకున్నారు. అవసరాలపై స్పందించిన ఆయన ఏం కావాలన్నా ప్రభుత్వం తరపున బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ ఇతర అధికారులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాల్లో చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీద బహుమతులు అందజేశారు.

పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సూపర్ సిక్స్ హామీలు భాగంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది చదువుకునేందుకు తల్లికి వందనం అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం కింద ఐదుగురు పిల్లల తల్లి అయిన పేద మహిళకు ఉమామహేశ్వరి కి రూ.65,000 చెక్కు ను ఎమ్మెల్యే అందజేశారు. ఉలవపాడు పంచాయతీకి చెందిన ఎన్నారై భోగినేని చెంచురామానాయుడు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అలాగే గతంలో యుపి పాఠశాలను ఇప్పుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా పున ప్రారంభించేందుకు సహకరించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి అధికారులకు పాలూరు దొండపాడు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.ముందుగా ఉదయం కోవూరు రోడ్ లోని సాయిబాబా గుడి వద్ద గల ఎంపీపీ స్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లావణ్య, డిప్యూటీ డీఈఓ నరసింహారావు, మండల విద్యాధికారులు అజయ్ బాబు, సుబ్బారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మంచిరాజు మురళీమోహన్, వినోద్ కుమార్ రెడ్డి, కంద్రా మాల్యాద్రి, తల్లపనేని రవీంద్ర, బుస్సారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆళ్ల హరికృష్ణ రెడ్డి, రామాల శ్రీనివాసులురెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## గిద్దలూరు నియోజకవర్గంలోని పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

గిద్దలూరు నియోజకవర్గంలోని రైతులు పండించిన తెల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయాలని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కి విన్నపించారు. బుధవారం సాయంత్రం మంత్రి ని ఆయన కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలోని పొగాకు రైతుల పరిస్థితులను గురించి వివరించారు. పొగాకు పండించిన రైతులు సరైన అమ్మకాలు లేక ఇబ్బందులు పడుచున్నారని, పొగాకును కొనుగోలు చేయించాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు జి పి ఐ %ఇ% అలియన్స్ కంపెనీ తో మాట్లాడి గిద్దలూరు నియోజకవర్గంలోని పొగాకును కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ రైతుల తరుపున ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మంత్రి అచ్చెన్నాయుడు కి ధన్యవాదములు తెలిపారు.

## నేడు శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ వాసవి అమ్మవారి ఆషాడ సారె మహోత్సవం - శిద్దా కుటుంబ సభ్యులు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 10**

శ్రీ హరిహర క్షేత్రం లో ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి సారే మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు శిద్దా లక్ష్మి పద్మావతి, శిద్దా సుధావళి,శిద్దా కుటుంబ సభ్యులు ఒక ప్రకటన లో తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ హరి హర క్షేత్రం; శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆషాడమాసము పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకంబరీ అలంకరణ, గోరింటాకు పండుగ, లక్షమల్లెలార్చన,సారే మహోత్సవం జరుగునని ఆలయ ధర్మ కర్తలు లక్ష్మి పద్మావతి, శిద్దా సుధావళి, శిద్దా కుటుంబ సభ్యులు తెలిపారు. కావున యావన్మంది మహిళా భక్తులు, ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యూత్ సభ్యులు,వాసవి మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని భక్తులను కోరుతున్నట్లు ధర్మ కర్తలు తెలిపారు.అమ్మవారి శాకాంబరి అలంకరణ కొరకు కూరగాయలు ఆకుకూరలు, పండ్లు,గోరింటాకు,మల్లె పూలు, సమర్పించే భక్తులు శుక్రవారం ఉదయం 6 గంటలకు దేవస్థానం అర్చకులు శ్రీ; హరి వెంకట కుమార చార్యులు అందించాలని భక్తులకు సూచించారు.

## పొదిలిలో నేడే డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, జులై 10**

పొదిలిలో శుక్రవారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు చెప్పారు తమ డిపో పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలకు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డిఎం శంకరరావు చెప్పారు సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు అందువల్ల తమ డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ప్రత్యక్షంగా గాని, ఫోన్ ద్వారా గాని వాటిని తమ దృష్టికి తీసుకొని రావాలని డిపో మేనేజర్ శంకరరావు కోరారు ఈ అవకాశాన్ని తమ డిపో పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగ పరచుకోవాలని ఆయన సూచించారు.

# తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ అలవర్చాలి

### - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ - శింగరాయకొండ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 10**

తల్లిదండ్రులు తమ పిల్లల మార్కుల కోసం వెంపర్లాడకుండా వారి క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హితవు చెప్పారు. సింగరాయకొండ, గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కాలేజీ నందు గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ విద్యార్థినిలకు గుడ్ అండ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ పై, మహిళలు బాగా కష్టపడి ఉన్నత స్థాయికి ఏవిధంగా ఎదిగారో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించారు. ఈ ఆత్మీయ సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కొరకు దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఇతర విద్యార్థుల పట్ల, ఆడపిల్లల పట్ల, సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించాలన్నారు. ఆడపిల్లలు తమ తల్లిదండ్రులను తప్ప వేరే ఎవరిని నమ్మి మోసపోరాదని, సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన పెంచుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని ఏదైనా సమస్య వచ్చిన తల్లిదండ్రులకు చెప్పాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. మహిళలు చాలా శక్తివంతులని క్రమశిక్షణగా చదువుకోవాలని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని శారీరక , మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించుటకు అవిశ్రాంతముగా కృషి చేయాలని విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలించారు. ఫోన్లో అనవసరమైన,తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి





చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. మైనర్లు వాహనాల డ్రైవింగ్ చేస్తూ చాల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారిని జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిలుపుదల చేసి, వారి బంగారు భవిష్యత్తు పాడవకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వారికి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించి, వాటిని అందుకోవడానికి ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని సూచించారు. మైనర్ బాలికలు,మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా మానవ మృగాళ్ల బారిన పడి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి రక్షణ కొరకు ప్రకాశం జిల్లా పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఆడపిల్లలపై అఘాయిత్యాలు పునరావృతం కాకుండా, పాఠశాలలు,కళాశాలలో పోలీసు అధికారులు వెళ్లి గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, చీటింగ్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. శిక్షించడం మాత్రమే లక్ష్యం కారాదని, మైనర్లలో నేర ప్రవృత్తిని తగ్గించడానికి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రకాశం జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆడపిల్లలు, స్త్రీలకు సంబంధించిన సమస్యల పట్ల ప్రకాశం జిల్లా పోలీసులు, అత్యంత తొందరగా, చురుకుగా స్పందించి వారిని రక్షించిన సందర్భాలను ఎస్పీ సోదాహరణంగా వివరించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అమ్మకం, రవాణా , వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు స్థానిక పోలీస్ లకు తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, టంగుటూరు ఎస్సై నాగమలేశ్వరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగావిశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**



విశ్రాంత ఉద్యోగులసంఘం అధ్యక్షులు గోటికె రవీంద్రనాథ రెడ్డి 73 జన్మదిన వేడుకలు గురువారం విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగానిర్వహించసారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి చే భారీ కేక్ కట్ చేయించారు . కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రవీంద్రానాథరెడ్డి టీచర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన నాటినుండి ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేశారని. ఈ నేపథ్యంలో యూటీఫ్ లో కీలకంగా వ్యవహరించారని , అందులో వివిధ పదవులు ఆయన్ను వరించాయని తద్వారా ఆయన ఉద్యోగుల సమస్యల పై ఎన్నో పోరాటాల సలిపి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఎవరైనా ఉద్యోగి సమస్యను తన దృష్టికి తీసుకెళితే సమస్యను పరిష్కరించే వరకు నిద్రించేవాడుకదన్నారు. ప్రధానంగా ఉపాధ్యాయుల సమస్యలపైనే దృష్టి సారించి పరిస్కారం కు కృషిచేశారన్నారు. ఉపాధ్యాయ వృత్తి పదవి అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘంలో చేరి అనతి కాలం లోనే ఆ సంఘ అధ్యక్షులు గా ఎంపిక అయి నాటినుండి నేటివరకు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పై పోరాటాలు చేస్తున్నారని. సంఘం లో నూతన వరవడుల ను తెచ్చారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా తేనీటి విందు జరిగింది ఇంత భారీ ఎత్తున తనను సన్మానించి ఆశీస్సులు అందించిన అందరికి రవీంద్రనాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గురుపూజ మహోత్సవములు





**దొనకొండ జులై 10 పెన్ పవర్**



మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందా ఆశ్రమం లో గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పాదుకలకు పంచామృత అభిషేకాలు శ్రీ అచలానంద గురుదేవుల వారి చిత్రపటమునకు ప్రత్యేక అలంకరణ చేసి అష్టోత్తర శతనామావళి పూజలు శ్రీ గురు ప్రత్యేక పూజలు గురుపూజ మహోత్సవములు నిర్వహించారు తదనంతరం శ్రీ భైరవానంద స్వామి వారికి భక్తులు పాద పూజ చేశారు భైరవానంద స్వామి మాట్లాడుతూ సనాతన హైందవ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుకెదక్కిందన్నారు ఈరోజు వ్యాస పౌర్ణమి ఎవరైతే ఈ రోజు గురువుకు పాదపూజ చేసి నమస్కరిస్తారొ వారిని గురువే అన్ని ఆపదలనుంది రక్షిస్తాడంనారు. శరణు గోరి గురుని వరమంత్రమును విన్న పరుల శరణు ఘోర పనిలేదని హరిహరులకు మిన్న గురు పరబ్రహ్మమని శిష్యుణ్ణి చీకటి నుండి వెలుగులోకి తీసుకెళ్లే వారే గురువు అని భగవంతుడు కూడా ఇవ్వలేని అమూల్యమైన వాటిని గురువు ఇస్తాడని ప్రతి ఒక్కరు గురోపదేశం తీసుకొని భక్తి ముక్తి మార్గం వైపు పయనించాలంనారు. అధిక సంఖ్యలో భక్తులు శిష్యులు పాల్గొని. భజనలు చేశారు వచ్చిన భక్తకోటికి శ్రీభైరవానందస్వామి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు.

## దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాలు








**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశముల ప్రకారం దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణం నందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయపరమైన అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా 'స్టాల్ ' ను గిద్దలూరు న్యాయమూర్తులు ఏ.ఓంకార్ , కె .భరత్ చంద్ర లు ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోవటం కోసం మధ్యవర్తిత్వమునకు చాలా ప్రాధాన్యత ఏర్పడినదని ,గిద్దలూరు కోర్టుల నందు ముగ్గురు శిక్షణ ఇవ్వబడిన మధ్యవర్తులను ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ నియమించడం జరిగినదని తెలియజేశారు. ఇరు పార్టీలతో సమన్వయమును ఏర్పరచడంతో పాటు మధ్యవర్తులు పోషించవలసిన పాత్రను తెలియజేశారు. వారికి కేటాయించబడిన కేసులు యందు ఇరుపార్టీలకు సత్వర పరిష్కరమును మధ్యవర్తులు చూపవలసినదిగా తెలియజేశారు. కక్షిదారులు ఈ అవకాశమును మధ్యవర్తిత్వం ద్వారా తమ కోర్టు కేసులకు ఉపయోగించుకోవలసినదిగా జడ్జి లు తెలియజేశారు .ఈ సందర్భంగా " 1 - కె వాక్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.ఎన్. శేషశయనారెడ్డి, ఉపాధ్యక్షులు బి. ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఏ .తిరుమల ప్రసాద్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ డి .సంగీతరావు ,సీనియర్ న్యాయవాదులు పి .రాజశేఖర్ రెడ్డి,కె.హిమశేఖర్ రెడ్డి ,కె. పోలయ్య, యస్.వి. భాస్కరరావు, వి.వి .రామిరెడ్డి, శిక్షణ పొందిన న్యాయవాదులు కె. రవి ప్రకాష్ బాబు,యస్.కె.ఉస్మాన్ షరీఫ్, సిహెచ్. పోలయ్య సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,ప్యానల్ లాయర్లు,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

- బాబాను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తజనం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 10**

పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం సాయిబాబా అఖండ సాయి నామ సప్తాహము, గురుపౌర్ణమి కార్యక్రమంకు భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు ప్రత్యేకించి మహిళలు బాబాను దర్శించుకునేందుకు తరలి వచ్చారు. దేవస్థానం సాయంత్రం వరకు క్యూలైన్లు కిక్కిరిసి భక్తజనం సందోహంతో నిండిపోయాయి. బాబా వారికి ఉదయం వేదపండితులు అభిషేకం వైభవంగా నిర్వహించి అలంకరించారు. తొలుత ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేదపండితులు ఆశీర్వచనం అందించి సత్కరించారు. డీసీఎంస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యారవ శీను దంపతులు పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులు వేలాదిమంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానంను పుష్పాలు, పత్రాలతో సుందరంగా అలంకరించారు. బాబా అన్నసంతర్పణ కార్యక్రమంలో సుమారుగా 7 వేలు మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు తంగుటూరి గోవింద రావు, వీసీ రామశాస్త్రి , సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, శ్రీరాం మురళి, సాంబశివరావు కమిటీ సభ్యులు, రాచమడుగు సంజీవయ్య, మునగా ప్రసాదు, బచ్చు వెంగళరావు గుప్త , పల్లా మాలకోండ్రాయుడు, ఇన్నమూరి సుబ్బారావు ,టీవి కృష్ణారెడ్డి, రాచళ్ళ నరేష్, పాల్వాది జయరాం, మారెళ్ళ ఉమాకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి జాతీయ వాసవి సత్ర సముదాయల అధ్యక్షులు దేవకి

- హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్యులు






**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 10**

జనసేన పార్టీలోకి జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు చేరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేవకి వెంకటేశ్వర్లుకు పార్టీ కండువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని దేవకి వెంకటేశ్వర్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరారు. అనంతరం మాజీ మంత్రి, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసులరెడ్డిని జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. జనసేన పార్టీలోకి దేవకి వెంకటేశ్వర్లు చేరికపై ఆర్యవైశ్యులలో ఆనందోత్సవాలు నెలకొన్నాయి.

## పొదిలి షిరిడి బాబా ఆలయంలో అనిల్ దంపతుల ప్రత్యేక పూజలు



**పొదిలి, పెన్ పవర్, జూలై 10**

పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డు లో గల షిరిడి సాయిబాబా ఆలయంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు గురు పౌర్ణమి సందర్భంగా గురువారం నాడు వారు షిరిడి బాబా ను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ షిరిడి బాబా ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాజకీయంగా నారాయణరెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బాబాను వేడుకున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు కూడా పాల్గొన్నారు.

# ఏది గుడ్ టచ్.. ఏది బ్యాక్ టచ్

## విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు





**దొనకొండ జూలై 10 పెన్ పవర్**

మండలంలో మంగినపూడి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు ఏది గుడ్ టచ్ ఏది బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం అవగాహన కార్యక్రమం లో దొనకొండ ,ఎస్ఐ, టీ త్యాగరాజు వారి సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100/112 సేవల గురించి వివరించారు. స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా తెలిపారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలి. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య ,భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లినగరం హై స్కూలుకు 80 స్టీలు భోజన ప్లేట్లను విరాళంగా చేసిన సర్పంచ్ బంగారు రత్నాలు

**గత ఏడాది అదే పాఠశాలకు మైక్ సెట్ విరాళం గా అందజేసిన సర్పంచ్.**

**దాతల సహకారం మరువలేని దంటూ, ధన్యవాదాలు తెలిపిన పాఠశాల హెడ్ మాస్టర్ మామిడి పద్మజ, ఉపాధ్యాయులు.**




**కొమరోలు పెన్ పవర్ జూలై 10**

అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు అల్లినగరం గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు సహకారంతో ఆమె మరిది బంగారు విశ్వరూపం గురువారం విద్యార్థులకు అవసరమైన 80 స్టీలు భోజన ప్లేట్లను విరాళంగా అందజేశారు. అల్లినగరం హైస్కూల్లో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది .ఆ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ అధ్యక్షత వహించగా, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు, సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ ,ఆమె మరిది వైసిపి నాయకులు బంగారు విశ్వరూపం, కొమరోలు మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు గోల్కొండ చాంద్ బాషా , స్థల దాత స్వర్గీయ మునుగునూరి వెంకటసుబ్బయ్య కుమార్తె సావిత్రి, తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సందర్భంగా విద్యార్థులకు భోజనాలకు అవసరమైన 80 స్టీల్ భోజన ప్లేట్లను సర్పంచ్ బంగారు రత్నాలు, ఆమె మరిది బంగారు విశ్వరూపం అందజేశారు. గత ఏడాది అదే పాఠశాలకు సర్పంచ్ బంగారు రత్నాలు, ఆమె మరిది విస్వరూపం స్పీకర్లతో కూడిన మైక్ సెట్ ను విరాళంగా అందజేశారు. ఆ సందర్భంగా బంగారు రత్నాలు ఆమె మరిది బంగారు విశ్వరూపం మాట్లాడుతూ, అల్లినగరం హైస్కూల్ అభివృద్ధికి తమ వంతుగా శక్తివంతం లేకుండా సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు కృషి చేయాలని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ నిరుపేద, పేద విద్యార్థులేనని అందువల్ల వారి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయంతో పాటు దాతల సహాయ సహకారం ఉన్నప్పుడే పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాఠశాలకు గతంలో గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు మైక్ సెట్ విరాళంగా ఇచ్చారని, అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయుటకు అవసరమైన 80 స్టీల్ ప్లేట్లను అందజేయడం అభినందనీయమని అంటూ సర్పంచ్ బంగారు రత్నాలుకు, ఆమె మరిది వైసిపి నాయకులు బంగారు విశ్వరూపంకు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ చాంద్ బాషా ,అబ్దుల్ సుభాన్ , సత్తార్, మజీద్ ,నాయబ్ రసూల్, రహమతుల్లా ,గఫూర్ ,అలీ అహ్మద్, రసూల్ ,జిలాని ఇమామ్ హుస్సేన్ , చెరుకూరి కృష్ణయ్య, యర్రగుంట్ల గ్రామానికి చెందిన మేకల నాగేంద్రుడు, కానుగారి రామలింగయ్య తోపాటు పలువురు గ్రామ పెద్దలు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.




## పేద విద్యార్థి చదువుకి సూర్య శ్రీ ట్రస్ట్ వితరణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 10**

ప్రకాశం జిల్లా వేమవరం కు చెందిన చాగంటి రమ్య తన చిన్న వయసులోనే అమ్మానాన్న లను కోల్పోయింది. తనకి ఇద్దరు అక్కలు వారిలో పెద్ద అక్కకి పూర్తిగా చూపు కనపడదు. రమ్య ప్రభుత్వ జడ్పీ స్కూల్లో చదువుకొని 600 కి 565 మార్కులు సాధించింది. తన దీన పరిస్థితి తెలుసుకున్న సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుడు విజయ్ కుమార్ సహకారంతో గురువారం ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్, సెక్రెటరీ సర్దార్ చేతుల మీదుగా 50 వేల రూపాయల చెక్ అందజేశారు. భవిష్యత్తులో కూడా రమ్య చదువుకి అండగా ఉంటామని ట్రస్ట్ నిర్వాహకులు భరోసా ఇచ్చారు.

## వైభవంగా గురుపౌవర్ణమి వేడుకలు

**సాయిబాబాను దర్శించుకొనేందుకు పోటెత్తిన భక్తులు.**

**అన్న ప్రసాద వితరణ**





**గిద్దలూరు పెన్ పవర్ జూలై 10**

సకల దేవతా మూర్తులకు నిలయమైన శ్రీ సాయిబాబా మందిరం లో గురుపౌర్ణమి వేడుకలను మందిర అధ్యక్షులు డాక్టర్ జె వి నారాయణ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేకువజామున నే బాబాకు అభిషేకాధికార్యక్రమాలను పూజాధికార్యక్రమాల అనంతరం సాయిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తుల కు దర్శనం కల్పించారు. అప్పటికే వేలాదిమంది భక్తులు బాబా దర్శనానికి క్యూ కట్టారు , స్వామి దర్శనానికి ఆలయకమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది . మందిరం లోని దునిలో భక్తులు కొబ్బరికాయ లను ఉంచి మొక్కులు చెల్లించుకున్నారు. గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించి సాయి మందిరాన విద్యుత్ దీపాలతో అలంకరించి చలువ పందిళ్ల ను వేశారు. అలయప్రాంగణంలో వినాయక ,కాశీ విశ్వేశ్వరుడు, దత్తాత్రేయ స్వామి సీత రామా,లక్ష్మణులు , ఆంజనేయుడు, పోలేరమ్మ రాజరాజేశ్వరి, వినాయక, శ్రీమహావిష్ణువు, వెలసివన్నారు . భక్తులు భక్తి శ్రర్ధలతో ఆయా దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మందిర ప్రాంగణంలో అన్న ప్రాసాధ వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు అన్న ప్రదాన్ని స్వీకరించారు. సాయికి అన్ని హారతులు నిర్వహించారు ఈ సందర్బంగా మహిళా , పురుష వాలంటీర్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేశారు.

## ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు



**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 10:**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండలంలో ఉత్సాహంగా కొసాగుతోంది. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అభివృద్ధి పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్నారు. మండల కేంద్రమైన గుడ్లూరులో మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వేణుగోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, తెలుగు యువత చెన్నారెడ్డి మహేష్, మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, మాజీ జిల్లా బీసీ సెల్ టీడీపీ నాయకులు చిత్తారి మల్లికార్జున, ఉమ్మనేని వెంకటేశ్వర్లు, మేకపోతుల మాలకొండయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యా బోధన

**దేశం నాయకులు డాక్టర్ ఇమాంస**



**పొదిలి, పెన్ పవర్, జులై 10**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రస్తుతం మెరుగైన విద్యా బోధన జరుగుతుందని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంసా చెప్పారు గురువారం నాడు పొదిలి పట్టణంలోని విశ్వనాథపురం లో గల మండల ప్రాథమిక పాఠశాల లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ శక్తుల వల్ల ప్రభుత్వ విద్యా బోధన చక్కగా సాగుతుందన్నారు ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో కూడా విద్యాబోధన జరుగుతుందనేది ముమ్మాటికి వాస్తవమని ఇమాంస స్పష్టం చేశారు అందువల్ల విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా విద్యను అభ్యసించే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ సుకన్య, వార్డ్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, భాష, నరసింహారావు, మస్తాన్, ఖాసీం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో సమస్యల పరిష్కారం

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి**






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్– జూలై 10**

ఒక తటస్థ వ్యక్తి తన ప్రత్యేక వ్యక్తీకరణ, సంధాన నైపుణ్యాన్ని ఉపయోగించే నిర్మిత ప్రక్రియ, కక్ష దారులకు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే వినూత్న ప్రక్రియ మధ్యవర్తిత్వం అనేది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ.భారతి అన్నారు. మధ్యవర్తిత్వం మీద కక్ష దారులకు, సామాన్య ప్రజనికి అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం నిర్వహించిన వన్ కే రన్ ను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు ఏర్పాటుచేసిన మీడియేషన్ టూ నేషన్ అనే స్టాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 59 మంది మీడియేటర్ల నియామకం జరిగిందని వీరి ద్వారా వివిధ స్థాయిలో ఉన్న వ్యాజ్యాలు పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాలీ అనంతరం ఒంగోలు పట్టణంలోని చర్చి సెంటర్లో న్యాయవాదులచే మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు టి. రాజ్యలక్ష్మి, ఏ.పూర్ణిమ, పి. లలిత జి.దీన, కే శైలజ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్. హేమలత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. భాస్కరరావు, ఒంగోలు టౌన్ డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు ఉడతా రవికుమార్, సిరిగిరి సరళ, దేవకుమారి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూడా తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 8:30 నుంచి 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.**

**కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు ప్రకటన.**

**కొమరోలు పెన్ పవర్ జూలై 10**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 11వ తేదీ శుక్రవారం కూడా ఉదయం 8:30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్తలైన ఏర్పాటులో భాగంగా తాటిచెర్ల మోటు లోని సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చేసే కార్యక్రమం కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. అందువల్ల తాటిచెర్ల ,నాగిరెడ్డిపల్లి, హసనాపురం ,ముత్తరాసుపల్లె, దద్దవాడ, గుండ్రెడ్డి పల్లె, నారాయణ పల్లె, అలసందల పల్లె ,గోవింద పల్లె , పొట్టి పల్లె, కె అక్కపల్లె, వెంకటం పల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8:30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లుగా శ్రీనివాసులు తెలిపారు.



# విద్యార్థి తల్లిదండ్రుల కలలను సాకారం చేయడమే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆశయం

**చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి 15,000 రూపాయలు చొప్పున అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దే.**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి.**

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.**









**కొమరోలు పెన్ పవర్ జూలై 10.**

తమ చిన్నారులు గొప్ప చదువులు చదివి ప్రయోజకులు కావాలని కలలు కంటున్న విద్యార్థుల తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కృషి చేస్తున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు .రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీ అన్ని విద్యాసంస్థలు నిర్వహించిన విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో భాగంగా గురువారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆ సమావేశానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి శివరామిరెడ్డి ,కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి, కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కొమరోలు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం ,కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య, కొమరోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, జనసేన మండల శాఖ కన్వీనర్ గజ్జలకొండ నారాయణ, బిజెపి జిల్లా శాఖ కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి ,కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, గిద్దలూరు మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్ షేక్ హసీనా కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, ప్రభుత్వ హైస్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సందర్భంగా శాసనసభ్యులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి గొప్ప ఇంజనీర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు , సైన్యాధ్యక్షులు విద్యావేత్తలని భావిస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు .ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులలో 98 శాతం మంది పేద నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని, అందువల్ల వారిని తీర్చిదిద్ది గొప్ప విద్యావంతులు చేయాలనే ఆశయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల ఆశయాల సాకారం చేసేందుకు అనేక పథకాలు పెట్టి అమలు చేస్తున్నారన్నారు .చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి 15000 రూపాయలు చొప్పున వారి తల్లుల ఖాతాలలో జమ చేస్తూ దేశంలోనే ఆదర్శ విద్యా శాఖ మంత్రిగా పేరు ప్రేక్షకులు గడిస్తున్నారని పేర్కొన్నారు .పేదరికం చదువుకు అడ్డు రాకూడదని, పేదరికం కారణంగా విద్యార్థులు అర్థాంతరంగా చదువులు మానివేయకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి కి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేస్తూ విద్యార్థులను తమ కన్న బిడ్డల భలే భావిస్తూ, వారికి విలువలతో కూడిన విద్యను అందిస్తూ , వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు మల్లికార్జున్ రెడ్డి ,విజయ్ కుమార్ రెడ్డి, పేరాల లక్ష్మీనరసయ్య, బిన్ని భాష, నాయబ్ రసూల్ ప్రభుత్వ హైస్కూలు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజుపాలెం హై స్కూల్లో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

**ఇంగ్లీషు ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి,ఉర్దూ ఉపాధ్యాయురాలు షహనాజ్ పర్వీన్ లకు ఘన సన్మానంతో వీడ్కోలు**





**కొమరోలు పెన్ పవర్ జూలై 9**

కొమరోలు మండలం రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ బదిలీపై వెళుతున్న ప్రతాపరెడ్డి, షహనాజ్ పర్వీన్ లకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా కే ప్రతాపరెడ్డి ,ఉర్దూ ఉపాధ్యాయినిగా షేక్ షహనాజ్ పర్వీన్ పనిచేస్తూ పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అయితే ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ప్రతాపరెడ్డి, షహనాజ్ పర్వీన్ బదిలీపై వెళ్లవలసి వచ్చింది. వారిరువురి బదిలీలను పురస్కరించుకొని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్రె వెంకట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా బదిలీపై వెళుతున్న ప్రతాపరెడ్డి ,షహనాజ్ పర్వీన్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ,వారు పాఠశాలలకు అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తో పాటు హిందీ ఉపాధ్యాయిని షేక్ మెహరున్ని సా, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సౌమిత్రి, శ్రీనివాస యాదవ్, విజయలక్ష్మి ,అరుణాదేవి, జ్యోతి, పరిమళ తదితరులు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులతో తమకు అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని ,ప్రేమానురాగాలను జ్ఞాపకం చేసుకుంటూ వారి సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ..ఇదే పాఠశాలలో 8 సంవత్సరాల పాటు పనిచేసి విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని భావించామని, అయితే ప్రభుత్వం 117 జీవో రద్దు చేయడంతో తమ పోస్టులు సర్ప్లస్ అయ్యాయని, దీనితో తప్పనిసరి పరిస్థితులలో పాఠశాల నుంచి బదిలీపై వెళ్ళవలసి వస్తున్నదని వివరిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,తోటి ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులతో, బాలబాలికలతో తమకున్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమకు అందించిన సహకారానికి, ప్రేమానురాగాలకు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో పాఠశాల బోధనేతర సిబ్బంది అశోక్ ,భాస్కర్ రెడ్డి, బీబీ తో పాటు విద్యార్థినీ విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**పట్టణానాన్ని సుందరంగా తీర్చి దిద్దుకుందాం -పట్టణ ప్రజలు కూడా సహకరించండి**

**విశ్వభారతి స్కూల్ అక్రమ కట్టడం ఆపేయాలని ఆదేశం**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యానికి అధిక పాధాన్యత ఇసున్నామని మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు తెలిపారు. ఆయన నిత్యం మున్సిపాలిట పారిధిలో వార్డులో పర్యటిస్తూ పారిశుధ్యం పనులను పర్యవేక్షిసున్నారు. ఆ వీధిలోని సమస్యలను ప్రజల ను అడిగి తెలుకొని వాటి పరిస్కారానికి కృషి చేస్తున్నారు. కాకుండా పారిశుధ్యం పై అవగాహన కూడా కల్పిస్తున్నారు. ఇండ్ల నుండివచ్చే చెత్తను తడి-పొడి చెత్తగా వేరు వేరుగా చెత్త సేకరించే కార్మికులకు అందించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సైడు కాలువల్లో వేయవద్దని , అలవేయటం వలన మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుందని తెలుపుతున్నారు. ఈసందర్భంగా పారిశుధ్యం కార్మికులకు పలు సూచనలు చేస్తున్నారు గిద్దలూరు మున్సిపాలిటీ ని సుందరంగా తీర్చిదిద్దుకుందామని, ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. చెత్తను ఇండ్ల సమీపాల్లోని ఖాళీ స్థలంలో, సైడ్ కాలువల్లో వేయవద్దని , చెత్త సేకరించే కార్మికులకు మాత్రమే అందించాలన్నారు ఇదేసమయంలో పట్టణంలో ని విశ్వభారతి పాఠశాల యాజమాన్యం సైడ్ కాలువ పై నిర్మిస్తున్న కాట్టడాని గమనించిన కమీషనర్ కొద్దిసేపు ఆకట్టడాని పరిశీలించి ఆ నిర్మాణం పనులను వెంటనే ఆపివేయసలని ఆదేశించారు. విశ్వభారతి పాఠశాల యజమాన్యం గ్రామంలోని మురుగునీటి ని సాగిలేరుకు చేరవేసే పెద్ద సైడ్ కాలువను ఆక్రమించి కొత్త నిర్మాణాలు చేస్తున్నారనే ఆరోపణలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. కాకుండా బొంత పూర్ణచంద్రా రెడ్డి స్వయంగా మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదులు చేశారు కూడా. ఈ నేపథ్యంలో కమీషనర్ రమణ బాబు ఈ నిర్మాణాన్ని పరిశీలించారని తెలుస్తుంది. దాంతో అనిర్మాణాన్ని ఆపేయాలని కమీషనర్ ఆదేశించారని తెలుస్తుంది. అనంతరం ఆయన పలు వార్డుల్లో పర్యటించారు.





# లారీ డ్రైవర్‌కు 40 రోజులు జైలు శిక్ష

**గిద్దలూరు పెన్ పవర్ జులై 10**

రాచర్ల మండలంలో మద్యం తాగి లారీ నడిపిన లారీ డ్రైవర్ కు గురువారం గిద్దలూరు కోర్టు 40 రోజులు జైలు శిక్ష విధించింది. రూ. 10 వేలు జరిమానా తో పాటు ఆరు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తూ న్యాయమూర్తి భరత్ చంద్ర తీర్పు ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# పొదిలిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జూలై 10**

పొదిలిలో గురువారం నాడు గురు పౌర్ణమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి తెల్లవారుజాము నుండే భక్తులు షిరిడి బాబా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు ఈ సందర్భంగా పట్టణంలోని దర్శి రోడ్డులో గల షిరిడి బాబా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో తెలుగుదేశం నాయకులు పాల్గొని షిరిడి బాబాను సందర్శించుకున్నారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారిలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంస, కామసాని రామిరెడ్డి, ఎస్ గౌస్ బాషా, షేక్ మస్తాన్, సుబ్బయ్య, భాష తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వాల గట్టి కృషి

**మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి**



**పొదిలి, పెన్ పవర్, జూలై 10**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం గట్టి కృషి చేస్తున్నాయని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు గురువారం నాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులకు డిజిటల్ క్రాఫ్ సర్వే పట్ల శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వివిధ సూచనలు, సలహాలు అందించారు భారత ప్రభుత్వం డిజిటల్ క్రాఫ్ సర్వే చేసిన భూకమతాలకు తప్పనిసరిగా ఫోటోలు తీయాల్సిందిగా ఆయన సూచించారు సాగులో ఉన్న ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయాలని తహసిల్దార్ కృష్ణారెడ్డి కోరారు రెవిన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు సంయుక్తంగా పని చేసి, పంట నమోదు కార్యక్రమాన్ని నూరు శాతం పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు పంట నమోదు జరిగితేనే ప్రభుత్వ పరంగా ప్రయోజనాలు అందగలవని తాసిల్దార్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ అధికారులు చేపట్టవలసిన వివిధ పనుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షేక్ సాజిదా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**చదువు తో పాటు క్రీడలు తప్పనిసరి**

**టెన్త్ క్లాస్ లో 580 మార్కులు సాధించిన**

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి లక్ష బహుమతి**

**టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి**

**పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి**

**మెగా టీచర్ - పేరెంట్ మీట్ సందర్భంగా**

**ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**











**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 10**

ఉచిత విద్యతో పాటు నాణ్యమైన భోజనం, స్టడీ కిట్స్, తల్లికి వందనం లాంటి ఆర్థిక ప్రోత్సాహాలతో విద్యా రంగాన్ని బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మెగా టీచర్ - పేరెంట్ మీట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నాలుగైదు క్లాసులకు ఒకే ఉపాధ్యాడుంటే నారా లోకేష్ విద్యా శాఖ బాధ్యతలు చేపట్టాక క్లాస్ కు ఒక ఒక టీచర్ విధానం ప్రవేశ పెట్టారన్నారు. విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లలకు చదువు సంధ్యలతో పాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల భవితవ్యాన్ని నిర్ణయించేది నైతిక విలువలెనన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలెజిన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ రోజులలో టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని బంగారు భవిషత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థులకు హితోపదేశం చేశారు. ఈ మధ్యనే 10వ తరగతిలో 580 మార్కులకు పైగా సాధించిన స్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు లక్ష రూపాయలు ప్రోత్సాహం తన సొంత నిధితో ఇస్తానని ప్రకటించానని అన్నారు. ఉపాధ్యాయులు కూడా తమకు సాధ్యమైనంత ఎక్కువ సమయం విద్యార్థులకు కేటాయించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి ఒక మొక్కను అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ ,ఆయా పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మల్లవరంలో చెత్త సేకరణ పట్ల అవగాహన



**పొదిలి, పెన్ పవర్, జులై 10**

మండలంలోని మల్లవరం సచివాలయ పరిధిలో గురువారం నాడు చెత్త సేకరణ పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా చెత్త సేకరణ పట్ల గ్రామస్తుల్లో అవగాహన కల్పించారు అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రోడ్లపై చెత్తను పారవేయకుండా చెత్తబుట్టలను అందజేశారు ఇందువల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా రోగాల బారిన పడకుండా ఉండేందుకు వీలు కలుగుతుందని సచివాలయ సిబ్బంది ప్రజలకు వివరించారు అనంతరం మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకులు వై వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధపు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన మన్నేపల్లి కార్తీక్



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 10**

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు సొంత ఖర్చులతో ఉచితముగా నోట్ పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు మెగా పిటియం సమావేశమునకు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపాలని కోరారు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు ఈ సందర్భంగా దాత మన్నేపల్లి కార్తీక్ నాయుడుకు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లి తండ్రులే తొలిగురువులు

**అమ్మే టీచర్. నాన్నే ప్రిన్సిపాల్ ఇంటినుంచే విద్యబుద్దులు**

**తల్లితండ్రుల ప్రోత్సాహం ప్రతి విద్యార్థిని విద్యార్థికి తప్పనిసరి**








**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జులై 10**

విద్యబుద్దులునేర్చుకునే ప్రతివిద్యార్థికి అమ్మే తొలి టీచర్ అని, నన్నే తొలి ప్రిన్సిపాల్ అని వారి పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులు రాణిస్తారని ఎంపీపీ దొంతకిరణ్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక రెయిన్బో హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యం ఈ ఓ అంజనేయులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖమంత్రి నారా లోకేష్ విద్యకు పెద్ద పీటా వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత్రుత్వంలో విద్యావ్యవస్థలో సమూలమార్పులు తెచ్చారాని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలను బడిబాట పట్టేలా ప్రోత్సహం కల్పించాలన్నారు. ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ మాట్లాడుతూ దొంత చలామరావు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతొ స్థాపించిన ఈ సంస్థ ద్వారా ఎందరో ప్రతిభ కలిగిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని కీర్తించారు. 2023-24లో సాధించిన ఫలితాల స్ఫూర్తితో, తల్లితండ్రుల ప్రొద్భలంతో ఇకముందు కూడా ఉన్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మన పాఠశాల మన విద్యార్థులు అంటు ఆత్మీయ సమావేశం నిర్వహించి విద్యలో ప్రతిభ చూపే విషయం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

# ఎల్లయ్యకి ఘన సన్మానం

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 10**

గురుపౌర్ణిమ పురస్కరించుకొని మార్కాపురం అసెంబ్లీభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఎంతో మంది యువకులకు ఎలక్ట్రిషన్ ప్లంబింగ్ వర్క్ లో విద్య నేర్పినటువంటి చెప్పలి ఎల్లయ్య ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, బిజెపి సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, రాజా శ్రీకాంత్, గోళ్ళ సతీష్ , అల్లేకుల సుబ్బారావు, సురేష్ ,శేషి రెడ్డి, వెంకటేశ్వర్లు, దండబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి రైల్వే స్టేషన్ పరిశీలన

**- రైల్వే పనులు వేగవంతం చేయాలన్న ఎంపీ మాగుంట, శాసనసభ్యులు ఉగ్ర**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 10**

నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులలో భాగంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈపరిశీలనలో రైల్వే అధికారులు, ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులతో చర్చించారు. రైల్వే లైన్ నిర్మాణ ప్రగతిపై అధికారులు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, శాసనసభ్యులు ఉగ్రలకు వివరాలు అందించారు. ఇప్పటివరకు జరిగిన పనులు, మిగిలిన దశల గురించి సమగ్ర సమాచారం ఇచ్చారు. ఈసందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ "కనిగిరి ప్రాంత ప్రజలకి ఇది ఎన్నో ఏళ్ల కలని, ఈరైల్వే లైన్ ద్వారా ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. రైలు కనిగిరి వరకు రావడం ద్వారా కొత్త వాణిజ్య అవకాశాలు, రవాణా సౌకర్యాలు కలుగుతాయి. కనిగిరి ప్రాంతం అభివృద్ధి దిశగా మరింత ముందుకు వెళ్తుంది," అని అన్నారు. రైల్వే ప్రాజెక్టు త్వరితగతిన పూర్తవడం ద్వారా కనిగిరి ప్రాంత ప్రజలకు అనేక రకాల ప్రయోజనాలు లభిస్తాయని,రవాణా సౌకర్యాలు విస్తరిస్తాయని తెలిపారు. కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ "రైల్వే ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడం కోసం అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు. అధికారులు మరింత వేగవంతంగా పనులు పూర్తి చేయాలి. త్వరితగతిన రైలు కనిగిరి వరకు వచ్చేలా చూడాలి అని పేర్కొన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచి, ప్రాజెక్టును నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు దిబ్బయ్య, జగదీష్, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, యారవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ -బ్యాట్ టచ్ పై అవగాహన..

**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 10**

పుల్లల చెరువు మండలం ముటుకుల సిద్ధార్థ హైస్కూల్ లో ఎక్సైజ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోక్సో చట్టం, గుడ్ టచ్- బాడ్ టచ్, బాల్య వివాహాలు పై సిద్ధార్థ హైస్కూల్ లో విద్యార్థులకు గురువారం పుల్లల చెరువు ఎస్ ఐ సంపత్ కుమార్,యర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. గంజాయికి,నాటుసారకి అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని, విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయ త్నం చేస్తున్నారని మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేరనీయొద్దన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి పోక్సో పై చైతన్యం పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాల్యవివాహాల వల్ల కలుగు నష్టాలు, సమస్యలు తెలి యజేస్తూ వాటిని ప్రోత్సహించిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టంపై వివరించారు. ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని ఉపయోగించడంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు

**ఎమ్మెల్యే అశోక్ రెడ్డి -విద్యావంతులైన యువతతోనే దేశ పురోగతి సాధ్యం.**

**తల్లిదండ్రులు తమ పిల్లల పై దృష్టి సారించాలి.**

**ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ.**







**పెన్ పవర్' కంభం జులై 10:**


విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయటం విద్యావ్యవస్థలో ఒక మార్పుకు మొదటి అడుగు అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టటం జరిగిందన్నారు. నారా లోకేష్ చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, విద్యామిత్ర కిట్లు అందచేస్తున్నారని, ప్రతీ పేద కుటుంబంలో ప్రతీ పేద విద్యార్థి చదువుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం ద్వారా వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయటం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశలోనే ఒక సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, ఏమి చేస్తున్నారో దృష్టి సారించాలని, విద్యార్థుల సామర్థ్యం గుర్తించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు సమాజంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలో ఎదురయ్యే ఓటమి, విజయానికి తొలిమెట్టు అని విద్యావంతులైన నేటి యువశక్తి ద్వారానే దేశ పురోగతి సాధ్యమన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్ ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి జడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, ఎంపీపీ తులషమ్మ, మరియు విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులపై తల్లిదండ్రులు కూడా దృష్టి పెట్టాలి









**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

విద్యార్థులపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా దృష్టి పెట్టాలని అప్పుడే వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేసిన వారం అవుతామని ప్రధానోపాధ్యాయులు తల్లపనేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం జనరల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముందుగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు విద్యాశాఖ మంత్రి లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇటీవల తల్లికి వందన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి సుమారు 13,000 రూపాయలు ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. అనంతరం తల్లి పేరిట పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం రావూరి కొండయ్య అందజేసిన రెండు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన ప్లే స్టేషన్ ను ప్రారంభించారు. ప్లే స్టేషన్ పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అందరూ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి, ఉపాధ్యాయులు, వెంకటాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మధ్య సమన్వయం ఉండాలి







**కందుకూరు పెన్ పవర్,జూలై10**

ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉంటేనే విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అన్నారు.పట్టణ పరిధిలోని దూబగుంట ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పార్టీ నాయకులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం పెన్ పవర్, జూలై 10**

కుప్పం మున్సిపాలిటీ కుప్పం టౌన్ హెచ్పీ రోడ్డు లో నెలకొన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి కార్యక్రమంలో విజయవంతం గా ముందుకు సాగాలని, స్వామివారి కృప ఆయనపై, ఆయన కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ( ఎలక్ట్రోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమములు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 109-కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం రెండవ బ్యాచ్ లింగసముద్రం మండలమునకు సంబంధించిన 38 మంది బూత్ లెవెల్ ఆఫీసర్ లకు శిక్షణా కార్యక్రమం ఎలేక్ట్రోరాల్ రిజిస్ట్రేషన్ అధికారి తిరుమణి శ్రీ పూజ కందుకూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. బూత్ లెవెల్ ఆఫీసర్ లకు మాస్టర్ ట్రైనర్ లుగా బి. కృష్ణవేణి, సునీల్ రెడ్డి బాధ్యత వహించినారు. లింగసముద్రం మండలం అసిస్టెంట్ ఎలక్ట్రోరాల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్.సీతామహాలక్ష్మి ఎలక్షన్ సిబ్బంది హాజరైనారు.

## ఇంటింటికి ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ





**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. మండలంలోని పాలూరు దొండపాడు గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఉదయం సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలో కందుకూరు నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో చదువుకునే బిడ్డకు 13 వేల రూపాయలు జమ చేశామని, ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశామని ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

## వైసిపి వారు నోరు అదుపులో పెట్టుకోవాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్,కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హెచ్చరించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై చేసిన నీచమైన వ్యాఖ్యలను ఎమ్మెల్సీడాక్టర్ శ్రీకాంత్ ఖండించారు. కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక వ్యక్తిగత విమర్శలు చేయడం దిగజారిన సంస్కృతి అని అన్నారు. మహిళలను గౌరవించే సంస్కృతి వైసీపీ వారికి లేదని తల్లిని చెల్లిని గౌరవించలేని వారు ఇతర మహిళలను ఎలా గౌరవిస్తారు అని అన్నారు. గతంలో చేసిన ఇలాంటి నీచమైన వ్యాఖ్యలకు ప్రజలు 11 సీట్లకు పరిమితి చేసినా ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. ఒక మహిళను స్టేజి మీద అవమానిస్తుంటే పక్కన ఉండేవారు పైశాచిక ఆనందం పొందటం వైసీపీ వారి విష సాంస్కృతి కి నిదర్శనం అని అన్నారు. మహిళలను గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో మరెవరూ కూడా మహిళలను ఇలా మాట్లాడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సమన్వయం ఉండాలి - వి.షాలిని రెడ్డి







**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ వి.షాలిని రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించడమే కాకుండా ఏ విధంగా చదువుతున్నారు, తరగతి గదిలో బోధించే పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని సరిచూసుకోవాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రుల మీద ఉందని,అదేవిధంగా బోధన చేయుచున్న ఉపాధ్యాయులను కూడా అడిగి విద్యార్థి పరిస్థితిని తెలుసుకోవలసిన అవసరం ఉందని పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు యాజమాన్యంతో సహకరించాలని అప్పుడే మంచి వాతావరణంలో ఉన్నతమైన, ఉత్తమమైన విద్యను బోధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ మెగా పేరెంట్స్ మీటింగులో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు మొక్కను బహుకరించి నాటి పెంచి పెద్దది చేయవలసినదిగా డైరెక్టర్ షాలిని రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మర్రెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం పట్టణంలోని 17 వ వార్డు నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు ధామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు కొత్త నరేంద్ర కుమార్, మురారి శెట్టి వెంకట సుబ్బారావు, బొమ్మిశెట్టి వాసు, కొత్తూరీ సుధాకర్ రావు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, నరసింహారావు ఇన్నమూరి, కాకుమాని ప్రవీణ్ ,మిచెల్లీ ఉమ మహేశ్వరరావు, కొత్త వెంకటేష్, మద్దాలి సురేశ్, వడ్డేళ్ళ రవిచంద్ర , కనమర్లపూడి అవినాష్, పాదర్తి నారాయణ, దివి శ్రీధర్, ముచ్చు శ్రీనివాసులు, వేముల శివప్రసాద్, తోట పృథ్వీ, తోట సురేశ్, అవ్వారు ముసలయ్య, టీ. కిరణ్, చిన్ని కృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంభంపాడులో డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన డి ఎల్ పి ఓ శ్రీనివాసులు రెడ్డి

**సి ఎస్ పురం,పెన్ పవర్ జులై 10**

మండలంలోని కంభంపాడు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను డి ఎల్ పి ఓ మరియు డి ఎల్ డి ఓ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చర్య అమలు, వ్యర్థాల నిర్వహణ, సాంప్రదాయ శుభ్రత పద్ధతులపై సమీక్షించారు ప్రజలకు అసౌక్యం కలగ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి పాండురంగారావుకు సూచించారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పేదరికం విద్యార్థుల చదువుకు అడ్డు కాకూడదన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఆశయం

**ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి ,విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి.**

**డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు సన్నబియ్యంతో భోజన సదుపాయం**

**విద్యాభివృద్ధికి ,కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కృషి అభినందనీయం.**









**కొమరోలు పెన్ పవర్ జూలై 10**

విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేస్తున్నదని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆనందోత్సవాలతో సాగిన తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావు అధ్యక్షత వహించగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవి శివరామిరెడ్డి, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, బొర్ర వెంకటరత్నం, కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య, కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ,గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షులు గోడి ఓబుల్ రెడ్డి ,డైరెక్టర్ షేక్ హసీనా, కొమరోలు వార్డు మెంబర్స్ షేక్ సుభాని తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా శాసనసభ్యులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఘనమైన చరిత్ర ఉన్నదని ,ఈ కళాశాలలో చదువుకున్న అనేకమంది విద్యార్థులు గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు, కళాశాల స్థాపనకు అభివృద్ధికి గ్రామ పెద్దలు చేసిన సహకారం మరువరానిదని అన్నారు. కళాశాలో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి ,వారి బంగారు భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు పెట్టి అమలు చేస్తున్నదని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాకూడదని ,పేదరికం వల్ల విద్యార్థులు అర్ధాంతరంగా చదువులు మానివేకూడదనే ఆశయంతోనే రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15000 చొప్పున విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేస్తున్నదని అన్నారు .అంతేకాక కళాశాలలకు వస్తున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి ఇబ్బంది పడకూడదనే ఆశయంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నదని అన్నారు అందువల్ల విద్యార్థులు ప్రభుత్వమనిస్తున్న ఆర్థిక సహాయం మధ్యాహ్న భోజన పథకం కాలేజ్ బ్యాగులు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు వాటిని సద్వినియోగం చేసుకొని చదువుకుంటూ గొప్ప ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ అధ్యాపకులు కూడా విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించి వారి ఉద్యోగ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. వివిధ వృత్తులు చేసుకుంటూ తీరిక లేకుండా కాలం గడుపుతున్న తల్లిదండ్రులు తరచుగా కళాశాలలకు పాఠశాలలకు వెళ్లి తమ చిన్నారుగా చదువు గురించి తెలుసుకోలేకపోతున్నారనే కారణంగా రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు .అందువల్ల విద్యార్థులు తల్లిదండ్రులు తమ అమూల్యమైన సూచనలు సలహాలను కళాశాల నిర్వాహకులు అందించి విద్యార్థులు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ కళాశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ సద్గుణరావును, అధ్యాపకులను శాసనసభ్యులు అశోక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సద్గుణ రావు, అధ్యాపకులు, బోధ నేతరసిబ్బంది, విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు. తమ కళాశాలలో ఘనంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరై విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ సద్గుణ రావు ధన్యవాదాలు తెలిపారు.

# దేశ భవిష్యత్తు విద్యార్థుల పై ఆధారపడి ఉంది







**అర్ధవీడు , పెన్ పవర్ , జూలై 10**

దేశ భవిష్యత్తు విద్యార్థుల పైనే ఆధారపడి ఉందని అర్ధవీడు మండల తహశీల్దార్ నాగార్జున రెడ్డి అన్నారు. మండలంలోని దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు . దొనకొండ మాజీ సర్పంచ్ బండి నారాయణరెడ్డి గతంలో ప్రకటించిన మాదిరిగానే ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రథమ , ద్వితీయ మెరిట్ విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున, 10వ తరగతిలో మొదటి మార్కులు సాధించిన విద్యార్థికి రూ 3,000లు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 2000 చొప్పున తహశీల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి , మాజీ సర్పంచ్ బండి నారాయణరెడ్డి , పంచాయతీ కార్యదర్శి , విఆర్ఓ, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి , పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన చెరుకుపల్లి వెంకటరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 10**

పాఠశాల విద్యార్థులకు ఏ సమయంలో ఏం అవసరమైన తను ఎప్పుడు అందుబాటులో ఉంటానని, విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని తెలుగుదేశం నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి తెలియజేశారు. గురువారం ఉప్పలపాడు పాఠశాలలో మెగా పిటియం కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ ప్రతాపరెడ్డి, సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 15వేల రూపాయల విలువైన నోట్ పుస్తకాలు, పలకలు మొదలగు విద్యాసామాగ్రిని చెరుకుపల్లి వెంకటరెడ్డి సారధ్యంలో విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేసిన చెరుకుపల్లి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు విచ్చేసి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వై రత్నం, పులి రాజశేఖర్, బొర్రాజు వెంకట నారాయణ, దేవదానం, ఆచారి, బాబు, భాగ్యరాజు, కరెంటు రసూల్, పాఠశాల ఉపాధ్యాయులు ఎలిక శ్రీనివాసులు, వహీద్ , జోష్ణ, సచివాలయం ఉద్యోగులు దేవమ్మ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి

**– మాజీ ఎంపీ హర్ష కుమార్ తో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 10**

రాజకీయాలతో సంబంధం లేకుండా దళిత కుటుంబాలను ఎన్నో ఏళ్లుగా వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్నటువంటి కరేడు గ్రామస్తులను ఈ బలవంతపు భూసేకరణ నుండి మినహాయించాలని వెంటనే ప్రభుత్వం స్పందించి భూసేకరణ జీవో నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు డిమాండ్ చేస్తుందని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో మాజీ ఎంపీ హర్ష కుమార్ తో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య పర్యటించారు. సుమారు 4500 ఎకరముల భూమిని భూసేకరణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, కరేడు గ్రామంలో అత్యధికంగా ఉన్న;;దళిత కుటుంబాలు ఎన్నో ఏళ్ల నుంచి వ్యవసాయమే జీవనాధారంగా వారి జీవనాన్ని సాగిస్తున్నారని హర్ష కుమార్ దృష్టికి బిళ్ళా చెన్నయ్య తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్;;కంపెనీకి 4,500 ఎకరాలు భూమిని కేటాయిస్తూ జూన్ 22న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని వివరించారు. ఈ విధంగా ఎన్నో ఏళ్ల నుంచి వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్నటువంటి కరేడు దళిత కుటుంబాలు ఈ బలవంతపు భూసేకరణ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని హర్ష కుమార్ కు బిళ్ళాచెన్నయ్య స్పష్టం చేశారు.

# మండలంలోని పాఠశాలల్లో ఘనంగా మెగా పిటియం సమావేశాలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 10**

మండలంలోని పాఠశాలల్లో ఘనంగా మెగా పిటియం సమావేశాలు నిర్వహించారు ముండ్లపాడు మండల ప్రాథమిక పాఠశాల స్థానిక మండల కేంద్రంలోని వడ్డే పాలెం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవి విద్యాలయం పాఠశాలల్లో మెగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయ సమావేశమునకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, మండలం డిప్యూటీ తాసిల్దార్ పి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి, హాజరైనారు కేజీబీవీ విద్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి జె ప్రసాద్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ విద్యా బోధన, పాఠశాల అభివృద్ధి మరియు మౌలిక వసతులు కల్పిస్తుందని, తల్లికి వందనం, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం మరియు బోధన సామాగ్రి కల్పించిందని తెలిపారు అనంతరం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మొక్కలు నాటారు తదుపరి సమావేశమునకు విచ్చేసిన తల్లిదండ్రులకు అతిథులకు విద్యార్థినీ విద్యార్థులకు గ్రామ పెద్దలకు భోజన సదుపాయం కల్పించారు కేజీబీవీ విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు ముండ్లపాడు పాఠశాలలో యన్నీ మాలకొండయ్య, గజ్జల కోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య, విద్యా కమిటీ ఛైర్మన్ తోట లక్ష్మీనారాయణ, కోనంగి వెంకట కొండయ్య, నారపురెడ్డి చిన్న మాల కొండారెడ్డి, ఉర్దు వెంకట నరసయ్య, పెనుకొండ పుల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రవి, పోతులూరయ్య, రవి, మోసే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు సిఎస్పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, మన్నేపల్లి కార్తీక్, విద్యా కమిటీ ఛైర్మన్ షేక్ హుస్సేన్ బీ, బత్తుల వెంకటాద్రి, పూర్వ విద్యార్థులు షేక్ రసూల్, పఠాన్ నాయబ్ రసూల్, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ మోహన్ రావు ఆయా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎస్ఈ ప్రత్యేక చొరవ లోఓల్టేజీ సమస్యకు చెక్





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 10**

ఇందిరా కాలనీ, పులి వెంకట రెడ్డి కాలనీ వద్ద లోఓల్టేజీ సమస్య ఉందని తెలిసిన వెంటనే ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు స్పందించారు. నూతన ట్రాన్స్ఫార్మర్ 63 కెవిఎ ను ఏర్పాటుచేసి లోఓల్టేజీ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపారు. ఎస్ఈ, విద్యుత్ శాఖ సిబ్బంది సమస్య పరిష్కారం పట్ల చూపిన చొరవ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యం. హరిబాబు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తోట. శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యం.యస్.వి. రవి ప్రకాష్ పాల్గొన్నారు.

# అమ్మవారిపాలెం హైస్కూలులో మెగా పీటీఎం విజయవంతం

**గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సత్కారం -విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు.**

**ఎమ్మెల్యేకు, అధ్యక్షులు నాగరాజుకు ధన్యవాదాలు తెలిపిన ఉపాధ్యాయులు**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 10:**

మండలంలోని అడవిరాజుపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ నందు గురువారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షాహినా ఫర్జానా, పీ.ఎస్.హెచ్.ఎం కాపులూరి వరలక్ష్మి , పాఠశాల విద్యా కమిటీ ఛైర్పర్సన్ గుండ్లపల్లి శివాజీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అడవిరాజుపాలెం యూపీ పాఠశాలను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయగా, తొలి పీటీఎం ను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టి విజయవంతం చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులు కాపులూరి సుధాకర్ రావు , గొర్ల కొండయ్య, పొంకం మాల్యాద్రి మరియు మాజీ సర్పంచ్ బొజ్జా రమణయ్య , మాజీ జడ్పీటిసీ అక్కిలిగుంట ప్రకాశం లను ఘనంగా సత్కరించారు. మెగా పేటీఎం సందర్భంగా విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైన భోజనాలు, స్వీట్ హాటు, పండ్లను గ్రామస్తులు గుండ్లపల్లి శివాజీ మరియు బొజ్జ వేణు అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రభుత్వం అందించిన మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టి, తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కందుకూరు అమ్మవారిపాలెం కావలి మార్గంలో ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా కృషి చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు, గ్రామ ప్రజలు అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియపరచగా, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు గారిని పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల ప్రయాణం సౌకర్యం కోసం బస్సు ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి కృషి చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో జనిగర్ల నాగరాజుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల ఉపాధ్యాయ బృందం పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిగిలి మనోహరం, రాజా, చుండూరు వసంత, కొండరాజు వెంకటేశ్వర్లు, శ్రీను, డి.బలరామయ్య , ఆర్.రమణారావు, పి.మునిస్వామి మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పాఠశాలలోనే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది , సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పొదిలిలో షిరిడి బాబా ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి



**పొదిలి, పెన్ పవర్, జులై 10**

పొదిలి లోని దర్శి రోడ్డులో గల షిరిడి సాయిబాబా దేవాలయాన్ని గురువారం నాడు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి సందర్శించారు గురుపౌర్ణమి సందర్భంగా ఆమె పొదిలికి విచ్చేసి, బాబా ఆలయాన్ని సందర్శించడంతోపాటు ప్రత్యేక పూజలు జరిపారు ఎమ్మెల్యే సతీమణి వసంత లక్ష్మి ఆలయం వద్దకు రాగానే ఆమెకు తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు అలాగే వసంత లక్ష్మి ని సాదరంగా తీసుకుని వెళ్లి , షిరిడి బాబా ను దర్శించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేశారు ఎమ్మెల్యే సతీమణి వసంత లక్ష్మి ని సాదరంగా ఆహ్వానించిన వారిలో మాజీ సర్పంచ్, స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీత, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు స్వామి రాజా తదితరులు ఉన్నారు.

# ఘనంగా మండలంలోని 76 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







**దొనకొండ జులై 10 పెన్ పవర్**

విద్యార్థుల సర్వత్మక అభివృద్ధి, పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి దారి చూపే విధంగా మండలంలోని 76 పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అట్టహాసంగా సాగింది. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న 6395 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశాలకు హాజరై, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల బలోపేతానికి ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలల్లోని మౌలిక సౌకర్యాల అభివృద్ధి, తాగునీరు, టాయిలెట్స్ నిర్వహణ, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల ప్రతిరోజూ హాజరు, గణిత-ఇంగ్లీష్ నైపుణ్యాల పెంపుదలకు తల్లిదండ్రులు సూచనలు చేశారు. మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ ఎన్ సాంబశివరావు ఎం ఈ ఓ 2 షేక్ అమీర్ జడ్పీ హైస్కూల్లో జరిగిన సమావేశంలో దర్శి ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని, తల్లిదండ్రులతో మాట్లాడుతూ, 'పిల్లలు సకాలంలో స్కూల్‌కి రావడం, పాఠాలు చదవడం, పరిశుభ్రత పాటించడం, డిజిటల్ విద్య వినియోగం' వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల చొరవతోనే స్కూల్‌కి వెళ్లే పిల్లల సంఖ్య పెరుగుతుందని, వారిలో ఆత్మవిశ్వాసం ఏర్పడుతుందని తెలిపారు. పాఠశాలల్లో నృత్యం పోటీలు నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులకు మొక్కలు అందజేసి వాతావరణ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలని సూచించారు. ఈ మెగా పిటిఎం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల ఫలితాలు తల్లిదండ్రులతో పంచుకుని, వీరి అభ్యాస మార్గంలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో పాఠశాలల అభివృద్ధి కమిటీలు ఎస్ ఎం సి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు పాల్గొని విద్యా రంగం అభివృద్ధికి దారితీయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి పాఠశాలలో విద్యార్థుల పేరెంట్ హాజరు, సమస్యలపై చర్చ, పాఠశాల పరిశుభ్రత, స్మార్ట్ తరగతులు, లైబ్రరీ వినియోగం వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరగడం ద్వారా ఈ మీటింగ్ ఒక వైవిధ్యమైన విధంగా సాగిందని పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## కోవిలంపాడు, శీలంవారిపల్లి పాఠశాలల్లో పిటియం సమావేశాలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 10**

మండల పరిధిలోని శీలంవారిపల్లి గ్రామంలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ టు మరియు కోవిలంపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మిట్టపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మెగా పిటిఎం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధముగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు పాఠశాలలో విద్య తో పాటు క్రమశిక్షణ పాటిస్తూ బాగా చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు సుస్థిరంగా ఉండేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని,పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని అన్నారు అనంతరం ఆయా పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు తదుపరి ఆయా పాఠశాలల్లోని తల్లిదండ్రులకు అతిథులకు విద్యార్థిని విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదు, సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏం కాశిరెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ లు ఎం మస్తానయ్య, సందలూరి బాలకాశయ్య, కాల్వ నరసయ్య, ఇరగని మాధవరావు, కేశవరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరం






**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 10**

ఎంతో టెక్నాలజీ పెరిగిన నేటి కాలంలో విద్యార్థులకు విద్య ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ఆటపాటలతో మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అంగన్వాడి టీచర్ శ్రీదేవి విద్యార్థులకు తెలిపారు. మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల ప్రశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఆదూరి సుప్రియ రవీంద్ర ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ ఏరియా అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, జర్నలిస్టు సుబ్రహ్మణ్యం హాజరై విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తల్లిదండ్రులు మా దృష్టికి తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం తెలిపారు. జర్నలిస్ట్ సుబ్రమణ్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. పిల్లలను స్నేహపూర్వకంగా ఆదరిస్తూ, అతి కష్టంగా పాఠశాలకు వెళ్లాలనే ఆలోచన లేకుండా ఇష్టపూర్వకంగా విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలపై బాధ్యత వహించాలని కోరారు. అదేవిధంగా ముఖ్య అతిథులతో పాటు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఆదూరి సుప్రియ రవీంద్ర లు విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలి.

విద్యార్థుల క్రమశిక్షణ ప్రవర్తనపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా దృష్టి సారించాలి.

కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు.





**కొమరోలు పెన్ పవర్ జులై 10**

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా పోటీపడుతూ విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నాయని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు పేర్కొన్నారు. కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు .ఆ సమావేశానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ అధ్యక్షత వహించగా, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు ,అల్లినగరం గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు , ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ ,కొమరోలు మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు గోల్కొండ చాంద్ భాష , హై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు స్వర్ణ ప్రవీణ్ ,హై స్కూలు స్థలదాత స్వర్గీయ మునగనూరు వెంకటసుబ్బయ్య కుమార్తె సావిత్రి, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సంఘం కన్వీనర్ బంగారు విశ్వరూపం తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా వెంకట నాయుడు మాట్లాడుతూ ,పోటీ ప్రపంచంలో చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ,అందువల్ల ప్రతి విద్యార్థి గొప్పగా చదువుకొని ,గొప్ప మేధావులుగా అభివృద్ధి చెందేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు పోటీపడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్య అందిస్తున్నారని, అందువలన విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సూచన సలహాలు పాటిస్తూ మంచి ర్యాంకులు సాధించి బంగారు భవిష్యత్తు వైపు పరుగులు తీయాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ చిన్నారులను స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోకుండా పాఠశాలలకు పంపించి వారిని గొప్ప విద్యావంతులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. మన పెద్దలు అప్పట్లో చదువుకోకపోవటం ,చిన్నారులను చదివించక పోవటంతో ప్రస్తుతం కష్ట నష్టాలు ఎదుర్కొంటూ బాధపడుతున్నారని, అలాంటి కష్టనష్టాలు నేటి విద్యార్థులకు ఎదురు కాకుండా ఉండేందుకు వారిని గొప్ప ఉద్యోగులు చేయాలని కోరారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పెద్ద సుబ్బరాయుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ,విద్యార్థుల తల్లిదండ్రులకు ,విద్యార్థులకు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో ఆ గ్రామ గోల్కొండ బ్రదర్స్, గ్రామ పెద్దలు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు ఆ పాఠశాల ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ధన్యవాదాలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశం





**పెన్ పవర్ కంభం జులై 10**

కంభం మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్,టీచర్ సమావేశాన్ని ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగవల్లులు, రంగురంగుల పూల తోరణాల అలంకరణతో పాఠశాలకు పండుగ శోభ వచ్చింది. పాఠశాలలో వినూత్నంగా ఏర్పాటుచేసిన ఫోటో ఫ్రేమ్స్ విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయతానుబంధాలకు అద్దం పట్టి, ఆదర్శంగా నిలిచాయి.పూర్వ విద్యార్థులు,పేరెంట్స్,ప్రజా ప్రతినిధులు తదితర అతిథులతో పాఠశాల పండుగ కాంతులతో కళకళలాడింది.ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మ పేరుతో ఓ మొక్కను నాటి,అమ్మలకు పాదాభివందనం చేసి, అమ్మల ఆశీర్వాదం పొందారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు నిర్వహించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదా. సుభద్ర, మాదా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీరమ్మ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్. మాదాసు.జ్యోతి, ఎంఈఓ-2 టి. శ్రీనివాసులు,విశ్రాంత ఎంపీడీవో. నాగేశ్వరరావు, ఉపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మమ్మ,గ్రామ పెద్దలు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి -పట్టణ ఎస్ఐ సైదాబాబు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 10**

సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ఎస్సై సైదాబాబు సూచించారు. స్థానిక పిఎస్ కాలనీలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహనకల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.అలాగే డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థునులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి





**పొన్నలూరు, పెన్ పవర్ జులై 10**

స్థానిక జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఎం చంద్రబాబు గారి ఆదేశాల మేరకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచన మేరకు చదువుల పండగ మెగా పిటిఎం లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా తమ విద్యార్థులను కళాశాలకు పంపించాలని విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు. అలాగే విద్యార్థులను ఇంటిదగ్గర చదివించి ఉన్నత స్థానాన్ని తీసుకొని రావాలని ఆయన అన్నారు. తహసీల్దార్ వి పుల్లారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్నది సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు విద్యార్థులు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులకు కళాశాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు సొంత నిధులతో విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు, విద్యార్థి తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మండవ మురళి, గంధం నరసయ్య, రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

-డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 10**

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి టిడిపి నాయకులతో కలిసి నల్లమడుగుల, పుల్లగూరపల్లి గ్రామాలలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు ప్రజలకు అందజేసి వివరించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందన్నారు తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం, మెగా డీఎస్సీ అమలు చేశామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం పథకాలను త్వరలో అమలు చేస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో యన్ సి మాలకొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీరాములు, గుర్రం వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్లు గుర్రం నాగేశ్వరరావు, కోటగిరి శ్రీను, కోటగిరి ప్రసాదు, యూనిట్ ఇన్చార్జి చావా చంద్రశేఖర్, క్లస్టర్ ఇన్చార్జి కోనంగి వెంకట కొండయ్య, కొత్త తిరుపతయ్య, బాబు, షేక్ ముస్తఫా, కొండయ్య, ఖాజావలి, మాల్యాద్రి, తిరుపాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.